

## ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేరుస్తున్నాం

- బండి సంజయ్ సవాల్‌కు మేం సిద్ధం
- రాష్ట్ర రవాణా మంత్రి పొన్నం ప్రభాకర్

- వివరాలు 5లో..



## కాసింపేటలో ఘనంగా పోచమ్మ బోనాలు

- భారీగా తరలివచ్చిన భక్తులు
- డప్పుల మోతల్లు, పూనకాలతో సందడి

- వివరాలు 2లో..

TELANGANA CAPITAL సంపుటి 01 | సంచిక 19

# తెలంగాణ క్యాపిటల్

నిజం.. నిజాయితీ.. నిబద్ధత

TELANGANA CAPITAL NEWS

www.telanganacapitalnews.com

కాంప్లిమెంటరీ కాపీ | కరీంనగర్, పెద్దపల్లి, సిరిసిల్ల, జగిత్యాల | సోమవారం 29 ఏప్రిల్ 2024 | పేజీలు 5

# కమలం గూటికి.. పెద్దిరెడ్డి

ఒకటి లేదా రెండు రోజుల్లో చేరిక   పార్టీలోకి ఆహ్వానించిన కిషన్ రెడ్డి, బండి

కార్మిక నాయకుడిగా ఇనుగాలకు పేరు   రెండు సార్లు ఎమ్మెల్యేగా, మంత్రిగా చేసిన అనుభవం

హుజూరాబాద్‌లో మరింత బలోపేతం కానున్న బీజేపీ



2

(తెలంగాణ క్యాపిటల్, కరీంనగర్ బ్యూరో)

పార్లమెంట్ ఎన్నికల వేళ ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. సీనియర్ నేత, మాజీ మంత్రి ఇనుగాల పెద్దిరెడ్డి త్వరలో కమలం గూటికి చేరబోతున్నారు. ఉమ్మడి జిల్లాలో మంత్రిగా పనిచేసిన తనకు కేసీఆర్ ప్రాధాన్యత ఇవ్వకపోవడంపై ఆయన అసంతృప్తితో ఇటీవల బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేశారు. అయితే.. ఆదివారం బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి, జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్.. పెద్దిరెడ్డిని కలిశారు. బీజేపీలోకి ఆహ్వానించగా.. ఆయన సానుకూలత తెలిపారు. ఒకటి రెండు రోజుల్లోనే ఆయన కాషాయం కండువా కప్పుకోనున్నారు. హుజూరాబాద్‌లో సీనియర్ నేత అయిన పెద్దిరెడ్డి బీజేపీ గూటికి చేరుతుండడంతో ఆ నియోజకవర్గంలో పార్టీ మరో బలోపేతం అవుతుందని ఆ పార్టీ నేతలు చెబుతున్నారు. పెద్దిరెడ్డి చేరికతో పార్టీకి ఎన్నికల్లో మంచి మైలేజీ వస్తుందని అంటున్నారు.



4

## స్వదేశీ బీజేపీకి... విదేశీ కాంగ్రెస్‌కు మధ్య పోరాటమిది

స్వదేశీ బీజేపీ, విదేశీయుడు స్థాపించిన కాంగ్రెస్ పార్టీకి మధ్య ఎన్నికల పోరు జరుగు తోందని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ అభివర్ణించారు.



5

## కాంగ్రెస్ క్యాండిడేట్‌ను ఒక్కరన్న గుర్తుపడుతరా..?

'గీతా భవన్ చౌరస్తాలో నిలబడితే కాంగ్రెస్ పార్టీ క్యాండిడే ట్‌ను ఒక్కడన్న గుర్తుపడుతాడా? ఆయనట గెలిస్తే రాహుల్ గాంధీ ముఖ్యమంత్రి అయితడంట. అట్ల ఉంది ఆయన తెలివి. సంజయ్‌ని గెలిపించేందుకు రేవంత్, బండి సంజయ్ ఒక్కటైన్రు' అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ అన్నారు.

GENERAL NEWS

# కమలం గూటికి పెద్దిరెడ్డి



**ఒకటి లేదా రెండు రోజుల్లో చేరిక**

**పార్టీలోకి ఆహ్వానించిన కిషన్ రెడ్డి, బండి**

**కార్మిక నాయకుడిగా ఇనుగాలకు పేరు**

**రెండు సార్లు ఎమ్మెల్యేగా, మంత్రిగా చేసిన అనుభవం**

**హుజూరాబాద్‌లో మరింత బలోపేతం కానున్న బీజేపీ**

**(తెలంగాణ క్యాపిటల్, కరీంనగర్ బ్యూరో)**

పార్లమెంట్ ఎన్నికల వేళ ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. సీనియర్ నేత, మాజీ మంత్రి ఇనుగాల పెద్దిరెడ్డి త్వరలో కమలం గూటికి చేరబోతున్నారు. ఉమ్మడి జిల్లాలో మంత్రిగా పనిచేసిన తనకు కేసీఆర్ ప్రాధాన్యత ఇవ్వకపోవడంపై ఆయన అసంతృప్తితో ఇటీవల బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేశారు. అయితే.. ఆదివారం బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి, జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్.. పెద్దిరెడ్డిని కలిశారు. బీజేపీలోకి ఆహ్వానించగా.. ఆయన సానుకూలత తెలిపారు. ఒకటి రెండు రోజుల్లోనే ఆయన కాషాయం కండువా కప్పుకోనున్నారు. హుజూరాబాద్‌లో సీనియర్ నేత అయిన పెద్దిరెడ్డి బీజేపీ గూటికి చేరుతుండడంతో ఆ నియోజకవర్గలో పార్టీ మరో బలోపేతం అవుతుందని ఆ పార్టీ నేతలు చెబుతున్నారు. పెద్దిరెడ్డి చేరికతో పార్టీకి ఎన్నికల్లో మంచి మైలేజీ వస్తుందని అంటున్నారు.

### పెద్దిరెడ్డి ప్రస్తానం..

ఇనుగాల పెద్దిరెడ్డి 1992లో తెలుగుదేశం పార్టీ ద్వారా రాజకీయాల్లోకి వచ్చారు. 1994లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో హుజూరాబాద్ నియోజకవర్గం నుండి పోటీ చేసి విజయం సాధించారు. 1999లో జరిగిన ఎన్నికల్లో తన సమీప ప్రత్యర్థి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కేతిరి సాయిరెడ్డిపై గెలిచి రెండోసారి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు కేబినెట్‌లో కార్మిక, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రిగా పనిచేశారు. 2004లో జరిగిన ఎన్నికల్లో టీఆర్ఎస్ అభ్యర్థి కెప్టెన్ లక్ష్మీకాంతరావు చేతిలో ఓటమి పాలయ్యారు. 2007లో టి.దేవేందర్ గౌడ్ స్థాపించిన నవ తెలంగాణ పార్టీలో చేరారు. ఆ తర్వాత ప్రజారాజ్యం పార్టీ సామాజిక తెలంగాణ నినాదానికి ఆకర్షితులై 2009లో ఆ పార్టీలో చేరారు. శాసనసభ నియోజకవర్గాల పునర్విభజనతో హుస్నాబాద్ శాసనసభ నియోజకవర్గం నుండి ప్రజారాజ్యం పార్టీ తరపున పోటీ చేసి ఓడిపోయారు. ఆ పార్టీ తీరుపై అసంతృప్తితో తిరిగి తెలుగుదేశం పార్టీలో చేరి పార్టీ అధికార ప్రతినిధిగా, రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా పనిచేశారు. 2018లో తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు సభ్యుడిగానూ సేవలదించారు. 2019 జూన్‌లో తెలుగుదేశం పార్టీకి రాజీనామా చేసిన పెద్దిరెడ్డి బీజేపీలో చేరారు. ఆ తర్వాత హుజూరాబాద్ ఉప ఎన్నికకు ముందు 2021లో బీజేపీకి రాజీనామా చేసి బీఆర్ఎస్‌లో చేరారు. తాజాగా ఆయన మరోసారి బీజేపీ గూటికి చేరబోతున్నారు.

### కార్మిక నాయకుడిగా పేరు

రెండుసార్లు (1994, 99) హుజూరాబాద్ ఎమ్మెల్యేగా గెలిచిన పెద్దిరెడ్డి.. కార్మిక నాయకుడికిగా పేరు సంపాదించారు. సింగరేణి కార్మిక సంఘం నాయకుడైన పెద్దిరెడ్డి.. హుజూరాబాద్ శాసనసభ్యుడిగా పెద్దిరెడ్డి కాంప్లెక్స్, నూతన బస్టాండ్, ప్రభుత్వ డిగ్రీ కళాశాలల ఏర్పాటుతో తనకంటూ ప్రత్యేక గుర్తింపు పొందారు. పలు అభివృద్ధి పనులతో శాశ్వత అభిమానులను సంపాదించుకున్నారు. ఉమ్మడి జిల్లాలో మంత్రిగా పనిచేసిన తనకు కేసీఆర్ ఏనాడూ ప్రాధాన్యత ఇవ్వలేదని ఇటీవల రాజీనామా సందర్భంలో కరీంనగర్ కదనభేరీ సభలోనూ తనకు ప్రాధాన్యత ఇవ్వకపోవడం మనసు కలచివేసిందన్నారు. హుజూరాబాద్ ఉప ఎన్నికల్లో టికెట్ ఇస్తానంటే పార్టీలో చేరానని.. మారిన రాజకీయ సమీకరణాలతో టికెట్ రాకపోటవంతో పార్టీ అభ్యర్థుల గెలుపునకు కృషి చేసినట్లు చెప్పారు. అయినా కేసీఆర్ తనకు ప్రాధాన్యత ఇవ్వలేదని.. దీంతో మనసు చెదిరి పార్టీకి రాజీనామా చేసినట్లు వెల్లడించారు. ఆ సమయంలో భవిష్యత్ కార్యాచరణపై తాను కార్యకర్తలతో, అభిమానులతో మాట్లాడి నిర్ణయం తీసుకుంటానని అన్నారు. ఎట్టకేలకు బీజేపీలో చేరేందుకు సంసిద్ధత తెలపడంతో ఆయన అభిమానులు సైతం ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

### కలిసిరానున్న రెడ్డి ఓటు బ్యాంక్..?

రెడ్డి సామాజిక వర్గానికి చెందిన ఇనుగాల పెద్దిరెడ్డి బీజేపీ గూటికి చేరుతుండడంతో రెడ్డిల ఓట్లు పార్టీకి అనుకూలంగా మారుతాయనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఇప్పటికే రెడ్డి సామాజిక వర్గానికి టికెట్ ఇవ్వలేదని కాంగ్రెస్‌పై రెడ్డిలు గుస్సాతో ఉన్నారు. వారంతా కాంగ్రెస్‌కు మద్దతు ఇవ్వొద్దని నిర్ణయానికి వచ్చినట్లుగానూ సమాచారం. పెద్దిరెడ్డి చేరికతో వారంతా బీజేపీ వైపే మొగ్గుచూపే అవకాశాలు ఉన్నాయని రాజకీయవర్గాల్లో జోరుగా చర్చ జరుగుతోంది. అదే జరిగితే బీజేపీ గెలుపు సునాయసమనే టాక్ సైతం వినిపిస్తోంది.

## నేడు నామినేషన్ల ఉపసంహరణకు చివరి గడువు

**ఉదయం 10:30 గంటల నుంచి మధ్యాహ్నం 3 వరకే సమయం**

**తెలంగాణ క్యాపిటల్, కరీంనగర్:** పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఎంపీగా పోటీ చేసేందుకు నామినేషన్లు దాఖలు చేసిన వారు ఉపసంహరణ కోసం దరఖాస్తు చేసుకునేందుకు సోమవారం వరకే గడువు ఉందని ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 29న ఉదయం 10:30 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు నిర్ణీత నమూనా 5లో కలెక్టరేట్లోని ఎన్నికల రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో దరఖాస్తు సమర్పించాలని పేర్కొన్నారు. మూడు గంటల తర్వాత నామినేషన్ల ఉపసంహరణకు వచ్చే దరఖాస్తులను ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం అనుమతించేది లేదని స్పష్టం చేశారు. ఎవరైనా నామినేషన్ల ఉపసంహరణకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు ఉదయం 10:30 గంటల నుంచి మూడు గంటల లోపే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అభ్యర్థులు ఈ విషయాన్ని గమనించాలని కలెక్టర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.



## ఖాసింపేటలో ఘనంగా పోచమ్మ బోనాలు

**తెలంగాణ క్యాపిటల్, గన్నేరువరం:** ఖాసింపేట గ్రామ ప్రజలు ఆదివారం పోచమ్మ బోనాలను ఘనంగా నిర్వహించారు. మహిళలు ఇంటికో బోనమెత్తుకొని డప్పు చప్పుళ్ళతో, శివసత్తుల పూనకాలు ఆటా, పాటలతో ఆలయానికి చేరుకున్నారు. నైవేద్యం, పసుపు, కుంకుమ, ఒడి బియ్యం పోసి మొక్కులు చెల్లించుకున్నారు. పిల్లా, జెల్లా, గోడ్డూ, గోద సల్లంగా చూడు తల్లీ అని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గంప మల్లీశ్వరి వెంకన్న, ఎంపీటీసీ ఏలేటి స్వప్న చంద్రారెడ్డి, మాజీ ఉప సర్పంచ్ బద్దం సంపత్ రెడ్డి, బిజెపి మండల అద్యక్షులు నగునూరి శంకర్, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**తెలంగాణ క్యాపిటల్, గన్నేరువరం:** గన్నేరువరం మండల కేంద్రంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ పాఠశాలలో ఆదివారం 1993-94 పదవ తరగతి పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకున్నారు. 30 సంవత్సరాల క్రితం జ్ఞాపకలను గుర్తుచేసుకొన్నారు. ఉపాధ్యాయులకు సన్మానం చేశారు. ఉపాధ్యాయులు మల్లారెడ్డి, రాంచంద్రం, స్వామి రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ రామస్వామి, మల్లేశం పాల్గొన్నారు.

## చికిత్స పొందుతూ ఒకరి మృతి

**తెలంగాణ క్యాపిటల్, ఇల్లంతకుంట:** ఇల్లంతకుంట మండలం రేపాక గ్రామానికి చెందిన రణం లింగయ్య హైదరాబాద్‌లోని గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. లింగయ్య (41) సెంట్రింగ్ పనులను చేస్తూ జీవిస్తుంటాడు. ఈనెల 24వ తేదీన సెంట్రింగ్ పని నిమిత్తం బెజ్జంకికి వచ్చి తిరిగి ఇంటికి రాత్రి వేళలో వెళుతుండగా గుండారం గ్రామ శివారులోని ఆయిల్ ఫామ్ వద్ద ద్విచక్ర వాహనం అదుపుతప్పి కింద పడిపోయాడు. తలకు తీవ్ర గాయమైంది. మెరుగైన చికిత్స నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించిగా ఆదివారం ఉదయం మృతి చెందినట్లు బెజ్జంకి ఎస్సై కృష్ణారెడ్డి తెలిపారు. మృతునికి భార్య విజయ, కుమారుడు, కూతురు ఉన్నారు.

TELANGANA CAPITAL
తెలంగాణ క్యాపిటల్
నిజం.. నిజాయితీ.. నిబద్ధత
www.telanganacapitalnews.com





# అభివృద్ధి చెప్పి ఓట్లు అడగాలి

**తెలంగాణ క్యాపిటల్, బెజ్జంకి:** బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల కాలంలో చేసిన అభివృద్ధిని, ఇచ్చిన హామీలను ఏ మేరకు నెరవేర్చారో చెప్పి ఓట్లు అడగాలి తప్ప కాంగ్రెస్ పార్టీని విమర్శించటం సరికాదని బెజ్జంకి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రత్నాకర్ రెడ్డి అన్నారు. బెజ్జంకిలో ఆదివారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఐదు నెలల కాలంలోనే ఆరు గ్యారెంటీలను అమలవుతున్నాయని, ఉచిత బస్సు సౌకర్యం, 200 యూనిట్ల కరెంటు, 500 రూపాయలకే సిలిండర్ ఇస్తున్నది నిజం కాదా అని ప్రశ్నించారు. చేసిన అభివృద్ధిని చెప్పి తాము ఓటర్ల దగ్గరికి వెళ్తున్నామని, కానీ వారు మాత్రం తమను తిట్టడం ధ్యేయంగా పెట్టుకొని, ఓటర్ల దగ్గరికి వెళ్ళటం ఏ మేరకు సమంజసమో వారి విజ్ఞతకే వదిలేస్తున్నామన్నారు. ప్రతిపక్షంలో ఉన్నామని వారు జీర్ణించుకోలేక ఇలా మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ బెజ్జంకి మండలంలోని రేగులపల్లి గ్రామంలో తనకు ఉన్న భూమి కాకుండా ఇంకా రెండు ఎకరాల భూమిని ఆక్రమించుకున్నది నిజం కాదా అని ప్రశ్నించారు. ఐదు కోట్ల నిధులను కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రద్దు చేసిందని అనటం సరికాదని, ఆ నిధులు 2021వ సంవత్సరంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు కాంట్రాక్టు పొంది పనులు చేయక పోవటంతో రద్దు అయ్యాయని తేల్చిచెప్పారు. 606 సర్వే నంబర్లు తాను ఇతరుల వద్ద డబ్బులు పెట్టి కొనుక్కున్నానే తప్ప ఆక్రమించుకోలేదని తెల్చి చెప్పారు. అలాగే 559 సర్వే నంబర్లు గల ఆరు ఎకరాల భూమిని పాసుబుక్కులు కలిగి ఉన్న వారి వద్దనే కొనుక్కున్నానని తన వద్ద సైతం పాస్ బుక్కులు ఉన్నాయని, దానిని రాద్ధాంతం చేయడం మాజీ ఎమ్మెల్యే రసమయికి తగదని హితవు పలికారు. ప్రజాస్వామ్యంలో ప్రజలదే తుది తీర్పు అని ప్రజాతీర్పుకు ఎవరైనా లోబడి ఉండాల్సిందేనని ఓటమి చెందిన వ్యధలో ఇలా మాట్లాడటం సరికాదని దామోదర్ హితవు పలికారు. ఆయనతో పాటుగా సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి పోతిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మహంకాళి ప్రవీణ్, జిల్లా ప్రభాకర్, రాజు, మచ్చ కుమార్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రెస్ అధికార ప్రతినిధిగా అజీమ్



**తెలంగాణ క్యాపిటల్, కరీంనగర్:** యూత్ కాంగ్రెస్ కరీంనగర్ జిల్లా అధికార ప్రతినిధిగా మొహమ్మద్ అజీమ్ నియామకం అయ్యారు. జిల్లా అధ్యక్షుడు పడాల రాహుల్ మంగళవారం నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మొహమ్మద్ అజీమ్ మాట్లాడుతూ జిల్లాలో యూత్ కాంగ్రెస్, కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు ప్రజలకు అందే విధంగా తనవంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. తన నియామకానికి సహకరించిన రాష్ట్ర రవాణా, బీసీ మంత్రి పొన్నం ప్రభాకర్ కు, టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ ఎమ్మెల్సీ బొమ్మ మహేశ్ కుమార్ గౌడ్, జిల్లా అధ్యక్షుడు మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, పడాల రాహుల్, పురుమల్ల శ్రీనివాస్, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇవ్వండి

**డోర్ టు డోర్ ప్రచారంలో సుడా చైర్మన్, నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి**



**తెలంగాణ క్యాపిటల్, కరీంనగర్:** నగరంలోని 57వ డివిజన్‌లో సుడా చైర్మన్, నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి డోర్ టు డోర్ ప్రచారంలో పాల్గొని కరీంనగర్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావుకు ఓటు వేయాలని కోరుతూ కరపత్రాలను పంపిణీ చేశారు. విద్యానగర్‌లోని ఓటర్లను కలుసుకొని బండి సంజయ్ కుమార్‌కు కార్పొరేటర్‌గా రాజకీయ జీవితం ప్రసాదించిన 57వ డివిజన్‌ను కూడా అభివృద్ధి చేయలేక పోయాడని అన్నారు. ఈ ఎన్నికలలో బుద్ధి చెప్పాలని నరేందర్ రెడ్డి కోరారు. 20 సంవత్సరాలుగా బిజెపికి కార్పొరేటర్లుగా గెలిపించినప్పటికీ ఎక్కడ వేసినగొంగళి అక్కడే ఉందని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ బాధ్యుడు మామిడి సత్యనారాయణ రెడ్డి, గుండాటి శ్రీనివాస్ రెడ్డి, ఎజ్రా, అస్తపురం రమేష్, ఊరడి లత, మహాలక్ష్మి, తిరుమల, రజితా రెడ్డి, కిరణ్ రెడ్డి, జిలకర రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

**ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు బుచ్చన్న యాదవ్**



**తెలంగాణ క్యాపిటల్, కరీంనగర్:** కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం కార్మిక, కర్షక,ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తూ, కార్పొరేట్లకు ఊడిగం చేస్తోందని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు కటికరెడ్డి బుచ్చన్న యాదవ్ అన్నారు. మేడే వాల్ పోస్టర్ కరీంనగర్ మండలంలోని బొమ్మకల్ గ్రామ పరిధిలోని ఫ్లైఓవర్ వద్ద గల సిమెంట్ గోదాం వద్ద ఆయన కార్మికులతో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బుచ్చన్న మాట్లాడుతూ ఎన్నో త్యాగాలు, పోరాటాలు చేసి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను యధావిధిగా కొనసాగించాలని నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలని,కార్మిక చట్టాల పునరుద్ధరణకై దేశంలోని బిజెపి ప్రభుత్వాన్ని ఓడించాలని దేశాన్ని రాజ్యాంగాన్ని ప్రజలను రక్షించుకోవాలని పిలుపునిచ్చారు. అమెరికా నగరం హే మార్కెట్లో 1886 మే 1న సమ్మె చేయాలని నిర్ణయించిన ప్రపంచ కార్మికుల సమైక్య నోషలిస్టు మరియు కార్మిక సంఘాల సమ్మె హేమార్కెట్లో భారీ నిరసన ప్రదర్శన ఎనిమిది గంటల పరిధినంకై కదం తొక్కిన కార్మికులు పెట్టుబడిదారులు, వారి గుండాలు, పోలీసులు జరిపిన తుపాకుల కాల్పుల్లో చనిపోయిన వారి రక్తం తడిసి ఎగిరేసిన ఎర్రజెండే మేడే అని తెలిపారు. 75 సంవత్సరాల స్వాతంత్ర భారతదేశంలో పౌర ప్రజాసొమ్ము పాలన అంతమైందని పెట్టుబడిదారీ విధానం కొనసాగుతుందని కార్మిక వర్గం దశాబ్దాలుగా పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలు 29 చట్టాలను సమూలంగా రద్దుచేసి పెట్టుబడుదాలకు అనుకూలంగా నాలుగు కోడ్ లను తెచ్చిందని పేర్కొన్నారు. పెన్షన్ చట్టాలను అమలు చేయాలని అన్నారు. హమాలి కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, ఎగుమతి-దిగుమతి రేట్లు పెంచాలని హమాలి,ఆటో, ట్రాన్స్పోర్ట్ కార్మికులకు సమగ్ర సంక్షేమ చట్టాన్ని తేవాలని,భవన నిర్మాణ కార్మికుల మరణానికి 10 లక్షల చెల్లించాలని ఐదు వేల పెన్షన్ ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. జిల్లాలోని కార్మికులు కర్షకులు అందరూ మేడే ఉత్సవాన్ని వాడ వాడన ఘనంగా జరుపుకోవాలని బుచ్చన్న యాదవ్ పిలుపు నిచ్చారు. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో సిమెంట్ గోదాం అధ్యక్షులు జంగం తిరుపతి యాదవ్ ఉపాధ్యక్షులు బాగోతం వీరయ్య కార్యవర్గ సభ్యులు నన్నవేని కొమురయ్య, నన్న వేణి శ్రీనివాస్, పల్లెర్ల రాములు గౌడ్, నన్నవేణి కొమురయ్య, జక్కుల ఐలయ్య, ఉప్పారపు శ్రీనివాస్, దొంగల శ్రీనివాస్,ముత్యాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌లోకి మాజీ సర్పంచ్‌లు?

**తెలంగాణ క్యాపిటల్, బెజ్జంకి:**బెజ్జంకి మండలంలోని 9 మంది బీఆర్ఎస్ సర్పంచులు ఆ పార్టీని వీడి కాంగ్రెస్‌లో చేరనున్నట్లు సమాచారం. వారి చేరికను మండలంలోని పలువురు కాంగ్రెస్ నేతలు అడ్డుకుంటున్నట్లుగా తెలుస్తోంది. ఈ చేరికలు పక్షం రోజుల క్రితమే జరగాల్సి ఉండగా కాంగ్రెస్ నేతలు అడ్డుకుంటున్నట్లుగా తెలియవచ్చింది. మానకొండూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ మాత్రం ఎటూ నిర్ణయం తీసుకోకపోవడంతో చేరికలు ఆగిపోయినట్లుగా తెలుస్తోంది. నాలుగు నెలల క్రితం జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో వీరంతా కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగానే పనిచేశారని, ప్రస్తుతం కాంగ్రెస్‌లో ఉన్న నేతలు అడ్డుపడడం వల్లనే ఆగిపోతున్నాయని రాజకీయ వర్గాలు అంచనా వేస్తున్నాయి ఇదిలా ఉండగా 9 మంది సర్పంచుల వెనుక ఉమ్మడి బెజ్జంకి మండలానికి చెందిన ఓ కీలక బీఆర్ఎస్ నేతల కనుసన్నులలో ఇదంతా జరుగుతున్నట్లు అంచనా. ఆ కీలక నేతకు, రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్‌తో ఉన్న సాన్నిహిత్యం వల్ల ఉమ్మడి బెజ్జంకి మండలంలోని పలువురు బీఆర్ఎస్ నేతలు కాంగ్రెస్‌లో చేరుతరనే మరొక ప్రచారం కూడా ఉంది. అలాగే ప్రస్తుత పార్లమెంటు అభ్యర్థి వెలిచాల రాజేందర్‌రావు సైతం వీరిని పార్టీలోకి ఆహ్వానిస్తున్నట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా సమాచారం. రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్, వెలిచాల రాజేందర్ రావు వారందరినీ పార్టీలోకి తీసుకోవాలని కవ్వంపల్లి సత్యనారాయణపై ఒత్తిడిని పెంచినట్లు తెలియ వచ్చింది. బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో చేరాలనుకునే వారిలో మండల కేంద్రం బెజ్జంకిలో ఇద్దరు మాజీ సర్పంచులు, దాచారం, బెజంకి క్రాసింగ్, తిమ్మాయిపల్లి, గుగ్గిళ్ళ, రేగులపల్లి, చీలపూర్ మాజీ సర్పంచులు, దాచారంలో ఒక ఉప సర్పంచ్ ఇంకా పలువురు నేతల లిస్టును కీలక నేత తయారుచేసి పొన్నం ప్రభాకర్‌కు ఇచ్చినట్లుగా సమాచారం.







# స్వదేశీ బీజేపీకి... విదేశీ కాంగ్రెస్‌కు మధ్య పోరాటమిది

**రిజర్వేషన్ల రద్దు కాంగ్రెస్ విష ప్రచారమే**

**6 గ్యారంటీల అమలుపై ప్రజల దృష్టిని మళ్లించేందుకు ఈ డ్రామాలు**

**ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లకు తూట్లు పొడిచిన పార్టీ కాంగ్రెస్సే**

**మతపరమైన రిజర్వేషన్లను మాత్రమే రద్దు చేసి తీరుతాం**

**కాంగ్రెస్‌పై నిప్పులు చెరిగిన బండి సంజయ్**

**హుజూరాబాద్‌లో 'ఇంటింటికీ బీజేపీ' పేరుతో ఎన్నికల ప్రచారం**

**తెలంగాణ క్యాపిటల్, హుజూరాబాద్:** స్వదేశీ బీజేపీ, విదేశీయుడు స్థాపించిన కాంగ్రెస్ పార్టీకి మధ్య ఎన్నికల పోరు జరుగుతోందని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ అభివర్ణించారు. బీజేపీని నేరుగా ఎదుర్కొనే దమ్ము లేని కాం గ్రెస్ పార్టీ ఎస్సీ, ఎస్టీల్లో భయాందోళనలు సృష్టించి రాజకీయ లబ్ధి పొందడానికి బీజేపీ అధికారంలోకి వస్తే రిజర్వేషన్లను రద్దు చేస్తుంటూ విష ప్రచారం చేస్తోందన్నారు. వంద రోజుల్లో 6 గ్యారంటీలను అమలు చేస్తామని మోసం చేసిన కాంగ్రెస్ పార్టీపై ప్రజలు ఆగ్రహంతో ఉండటంతో.. వారి దృష్టిని మళ్లించేందుకు ఆడుతున్న రాజకీయ డ్రామా అని విమర్శించారు. రాజ్యాంగాన్ని తూ.చ తప్పకుండా అమలు చేసే పార్టీ బీజేపీ అని, ఎస్సీ, ఎస్టీ, రిజర్వేషన్లను కొనసాగిస్తామని స్పష్టం చేశారు. మతపరమైన రిజర్వేషన్లకు రాజ్యాంగం వ్యతిరేకమైనప్పటికీ.. సుప్రీంకోర్టు తీర్పులను సైతం ధిక్కరించి ముస్లింలకు రిజర్వేషన్లు అమలు చేస్తున్న పార్టీ కాంగ్రెస్ అని మండిపడ్డారు. బీజేపీ అధికారంలోకి వస్తే రాజ్యాంగం ప్రకారం ముస్లిం రిజర్వేషన్లను రద్దు చేసి.. వాటిని ఎస్సీ, ఎస్టీ, బీసీలతోపాటు అగ్రవర్ణాల్లోని పేదలకు పంచి తీరుతామని ప్రకటించారు. రాజ్యాంగాన్ని మారుస్తామని కేసీఆర్ ప్రకటిస్తే కనీసం నోరు మెదపని కాంగ్రెస్ నేతలు అంబేద్కర్‌ను అడుగడుగునా అవమానించారన్నారు. అంబేద్కర్‌ను ఓడించడంతోపాటు అంబేద్కర్ చనిపోతే ఆయన పార్ధివ దేహాన్ని ఢిల్లీలో ఉంచకుండా ముంబయికి పంపించిన నీచమైన పార్టీ కాంగ్రెస్సేనని మండిపడ్డారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం ఉదయం హుజూరాబాద్‌లో 'ఇంటింటికీ బీజేపీ' పేరుతో సంజయ్ ఓట్లు అభ్యర్థించారు. కరప్రతాలను అందజేశారు. మోదీ ప్రభుత్వ విజయాలను వివరిస్తూ, మళ్లీ మోదీయే అధికారంలోకి రావాల్సిన ఆవశ్యకతను వివరిస్తూ ప్రచారం నిర్వహించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. 'ఎన్నికల ప్రచారంలో భాగంగా కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గంలో 'ఇంటింటికీ బీజేపీ' పేరుతో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నాం. అందులో భాగంగా హుజూరాబాద్ లో నేను ఇంటింటికీ వెళ్లి ఓట్లను అభ్యర్థించాను. మోదీ ప్రభుత్వ విజయాలను, ఎంపీగా చేసిన అభివృద్ధి, ప్రజా సమస్యలపై చేసిన పోరాటాలతో కూడిన కరపత్రాలను ఇంటింటికీ పంపిణీ చేస్తున్నాం. కాంగ్రెస్, బీఆర్ఎస్ ఏనాడూ ప్రజల కోసం పనిచేయలేదు. ప్రజలు కష్టాల్లో ఉంటే భరోసా ఇవ్వలే. బీఆర్ఎస్ అభ్యర్థి వినోద్ కుమార్ ఏనాడూ జనం గురించి పట్టించుకోలేదు. లేఖలు రాసుడు, హైదరాబాద్ లో ఉండటం తప్ప సాధించిందేమీ లేదు. కరీంనగర్.. వరంగల్, ఎల్కతుర్తి..సిద్దిపేట రోడ్డు విస్తరణ నిధులు ఎవరి హయాంలో వచ్చాయి? ఎవరి హయాంలో మోదీ వచ్చి పనులను ప్రారంభించారు. అసలు కాంగ్రెస్ అభ్యర్థి ఎవరో కూడా తెల్వదు. నేను పక్కా లోకల్. బీఆర్ఎస్ అభ్యర్థి పక్కా నాన్ లోకల్. కరీంనగర్‌కు కేంద్రం ఇచ్చిన నిధులను కేసీఆర్ దారి మళ్లిస్తే నోరు విప్పలే. కరీంనగర్ ప్రజలు బాధల్లో ఉంటే ఏనాడూ పట్టించుకోలే. కేసీఆర్‌కు దోచి పెట్టడం, తన కుటుంబానికి దాచి పెట్టడం తప్ప సాధించిందేమీ లేదు. అకాల వర్షాలతో రైతులు పంట నష్టపోతే ఎన్నడైనా కేసీఆర్‌ను కలిసి సాయం చేయించారా? ఇప్పుడు కూడా రైతులు పంట నష్టపోయి కొందరు, వడ్లు కొనుగోలు కేంద్రాల్లో మరికొందరు ఇబ్బందులు పడుతుంటే ఎందుకు లేఖలు రాయలేదు' అని ప్రశ్నించారు. 'కాంగ్రెస్ అభ్యర్థి ఎవరో ప్రజలకు తెలియదు. మీడియాకు అయినా తెలుసా? కాంగ్రెస్ నేతలకు కూడా తెల్వదు. రాహుల్ గాంధీని కాంగ్రెస్ కార్యకర్తలు ప్రధాని చేయాలనుకుంటే.. ఆయన మాత్రం సీఎం చేయాలనుకుంటున్నడు. అసలు ఆయన లోకలా? నాన్ లోకలా? కూడా తెల్వదు. ఆ పార్టీ కార్యకర్తలే పూర్తి అయోమయంలో ఉన్నరు. ఓడిపోతామనే భయంతో కాంగ్రెస్ పార్టీ బీజేపీ అధికారంలోకి వస్తే ఎస్సీ, ఎస్టీల రిజర్వేషన్లను రద్దు చేస్తుందని విష ప్రచారం చేస్తోందని పేర్కొన్నారు. అంబేద్కర్‌ను అవమానించిందే కాంగ్రెస్. ఆ పార్టీ విదేశీ పార్టీ. బ్రిటోషోడు స్థాపించిన పార్టీ. బీజేపీ స్వదేశీ పార్టీ. గాంధీ ఆలోచనలను, అంబేద్కర్ ఆశయాలను, దీన్ దయాళ్, శ్యామా ప్రసాద్ ముఖర్జీ సిద్ధాంతాలను అమలు చేస్తున్న పార్టీ బీజేపీ అని పేర్కొన్నారు. అమిత్ షా ముస్లిం రిజర్వేషన్లను రద్దు చేసి పేదలకు అందజేస్తామ ని ప్రకటిస్తే.. కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియాలో ముస్లిం అనే పదాన్ని తొలగించి రిజర్వేషన్లనే రద్దు చేస్తామన్నట్లుగా దుష్ప్రచారం చేయడం సిగ్గు చేటన్నారు.

**మీకోసం ఎందాకైనా పోరాడతా**

"నేను మీరు తయారు చేసిన నాయకుడిని నేను. మీ కోసం కరీంనగర్ టవర్ సర్కిల్, కమాన్ వద్ద కొట్లాడిన. మీరు గెలిపిస్తే ఎంపీగా, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా ప్రజల పక్షాన హైదరాబాద్‌లో కొట్లాడిన. రాష్ట్రమంతా తిరిగిన అన్ని వర్గాల పక్షాన పోరాడిన. ప్రజలను రాచి రంపాన పెడుతున్న కేసీఆర్‌ను ఫాంహౌజ్ నుండి ధర్నా చౌక్‌కు గుంజుకొచ్చిన. కేసీఆర్ గద్దె దించే దాకా పోరాటం చేసిన. అదే సమయంలో ఎంపీగా కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధి కోసం రూ.12 వేల కోట్లు నిధులు తీసుకొచ్చిన. ఇది మాత్రమే సరిపోదు.. నన్ను ఈ స్థాయికి తీసుకొచ్చిన కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలకు కోసం చేయాల్సింది ఎంతో ఉంది. మీకోసం ఎందాకైనా పోరాడతా' అని బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యానించారు. లైఫ్ ఇన్సూరెన్స్ ఏజెంట్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో కరీంనగర్‌లోని గణేష్‌నగర్‌లో ఎల్ఐసీ భవన్‌లో ఎల్ఐసీ కరీంనగర్ డివిజన్ ఏజెంట్ల ఆత్మీయ సమావేశం నిర్వహించారు.

**బీజేపీలో చేరిన బీఆర్ఎస్ నాయకులు**

కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ లోని 44వ డివిజన్‌కు చెందిన పలువురు బీఆర్ఎస్ నాయకులు సంజయ్ సమక్షంలో బీజేపీలో చేరారు. అంబేద్కర్ క్లబ్ అధ్యక్షుడు కొంపల్లి రమణ్ కుమార్ ఆధ్వర్యంలో పావులా అనిల్ కుమార్, పిట్టల హరీష్ కిరణ్, కొరివి కరుణాకర్, జి.చరణ్, క్రర నవీన్ కుమార్, బి.శంకర్, సాయి ధనుష్, రుత్విక్, మేకల సిద్ధార్థ, పిట్టల ఆశీష్, బి.జైలుదాస్ తదితరులు ఎంపీ కార్యాలయంలో సంజయ్ సమక్షంలో కాషాయ కండువా కప్పుకున్నారు. ఎన్నికల్లో బీజేపీ గెలుపుకు కృషి చేయాలని కోరారు. మరోవైపు యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఇటీవల నిర్వహించిన పరీక్షల్లో 82వ ర్యాంకు సాధించిన సివిల్స్ విజేత మెరుగు కౌశిక్ సంజయ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. జనగాం జిల్లాకు చెందిన కౌశిక్‌ను సంజయ్ అభినందించారు.

# మెజారిటీ లక్ష్యంగా పనిచేయాలి...

**బీజేపీ రాష్ట్ర కార్యదర్శి మూగ జయశ్రీ**



**తెలంగాణ క్యాపిటల్, కరీంనగర్:** ప్రతీ గ్రామంలో బీజేపీకి ఎక్కువ మొత్తంలో ఓట్లు పడేలా చేసి మెజారిటీ లక్ష్యంగా పనిచేయాలని బీజేపీ రాష్ట్ర కార్యదర్శి మూగ జయశ్రీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మండలంలోని మక్తపల్లి గ్రామంలో ఆదివారం మండల ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన జయశ్రీ మాట్లాడుతూ బూత్‌ల వారిగా ఉన్నటువంటి ఓటర్ల వివరాలను కూలంకషంగా పరిశీలన చేయాలని సూచించారు.వికలాంగుల ఓట్లతో పాటుగా,వృద్ధుల ఓట్ల కు సంబందించిన వివరాలను కూడా సేకరణ చేయాలని తెలిపారు. ప్రతీ ఓటర్ ను కలిసి దేశ భవిష్యత్ కోసం ప్రధాని నరేంద్ర మోదీ చేస్తున్న కృషిని వివరించాలని పేర్కొన్నారు.కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో బండి సంజయ్ చేసినటువంటి అభివృద్ధి పనులతో పాటుగా నాటి బిఆర్ఎస్ ప్రభుత్వంలో, నేటి కాంగ్రెస్ ప్రభుత్వం లో ప్రజల కోసం బండి సంజయ్ చేసిన ఉద్యమాలను వివరించాలని తెలిపారు.బండి సంజయ్ ఎంపీ గా పనిచేసిన సమయంలో అభివృద్ధి పనులకోసం కేంద్రం నుండి తీసుకొచ్చిన నిధులకు సంబందించిన విషయాలతో పాటుగా,బీజేపీ రాష్ట్ర అధ్యక్షులుగా వ్యవహరించిన సమయంలో నిర్మించిన పలు ఉద్యమాల విషయాలతో కూడిన సమాచార బుక్ లెట్ ను ఆవిష్కరించారు. లాబార్థి సంపర్క్ అభియాన్ కు సంబందించి లబ్ధిదారులతో కలిసి ప్రధాని పంపించిన కరపత్రాలను పంపిణి చేయాలని పేర్కొన్నారు. మండల అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి, మానకొండూర్ అసెంబ్లీ కన్వీనర్ ముత్యాల జగన్ రెడ్డి,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి బొంతల కళ్యాణ్ చంద్ర, మాజీ జడ్పిటీసి ఎడ్ల జోగిరెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు మావురపు సంపత్,బూట్ల శ్రీనివాస్, చింతం శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శులు కిన్నెర అనిల్, గొట్టిముక్కల తిరుపతి రెడ్డి పాల్గొన్నారు.

TELANGANA CAPITAL
తెలంగాణ క్యాపిటల్
నిజం.. నిజాయితీ.. నిబద్ధత
TELANGANA CAPITAL NEWS
www.telanganacapitalnews.com

GENERAL NEWS



# హామీలన్నింటినీ నెరవేరుస్తున్నాం

**బండి సవాల్‌కు మేం సిద్ధం**

**మా సవాల్‌ను ఎంపీ స్వీకరిస్తారా..?**

**రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్**



**తెలంగాణ క్యాపిటల్, కొత్తపల్లి:** తాము ఎన్నికల వేళ ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేరుస్తున్నామని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. మే 13న జరిగే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థి రాజేందర్ రావుకు ఓటు వేసి గెలిపించాలని అన్నారు. కొత్తపల్లి మండలంలోని బావుపేట గ్రామంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. భారీ ర్యాలీ నిర్వహించారు. మొన్ననే అందరి ఆశీర్వాదంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిందని, అధికారంలోకి రాగానే ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఆర్టీసిలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అందిస్తున్నామని చెప్పారు. 500 రూపాయలకి గ్యాస్ అందిస్తున్నామని, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తున్నామని తెలిపారు. కేసీఆర్ ఎన్ని డబుల్ బెడ్రూంలు ఇచ్చారని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం నియోజకవర్గానికి ఏటా 3,500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తున్నామని, 5 లక్షలు ఇస్తాం మీరే ఇళ్లు కట్టుకోవాలని అన్నారు. ఆగస్టు నెలలో రైతులకు 2 లక్షలు రుణమాఫీ చేస్తామన్నారు. ఆరు గ్యారంటీ అమలు చేస్తే పోటీ నుండి తప్పుకుంటా అని బండి సంజయ్ అంటున్నారని, ఆయన సవాల్‌ను స్వీకరిస్తున్నామని, అధికారంలోకి వచ్చిన నాలుగు నెలల్లోనే ఎన్ని హామీలు అమలు చేశామో చూసుకోవాలని హితవు పలికారు 10 సంవత్సరాలు బీజేపీ అధికారంలో ఉందని, సంవత్సరానికి 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్నారు.. ఇచ్చారా అని ప్రశ్నించారు. నల్లధనం తెచ్చి ప్రతి ఒక్కరి ఖాతాలో 15 లక్షలు వేస్తామన్నారు.. కనీసం ఒక్కరి ఖాతాలో అయినా వేశారా అని అడిగారు. తెలంగాణ విభజన హామీలు అమలు చేశారా అని అన్నారు. 10 సంవత్సరాల మీరు అమలు చేసి ఉంటే తమ అభ్యర్థి కూడా పోటీ నుండి తప్పుకుంటాడు.. మీకు ధైర్యం ఉందా..? అని ప్రశ్నించారు. 2004-14 మధ్య మేము ఇచ్చిన హామీలు ఒక్కటి కూడా అమలు చేయకుంటే చర్చకు సిద్ధమని చెప్పారు. 10 ఏళ్లలో ఏ ఒక్క హామీ అమలు చేయకుండా ఏ ముఖం పెట్టుకొని ఓట్లు అడుగుతున్నారని అన్నారు. ఈ నియోజకవర్గానికి మీరేం చేశారో.. నేనేం చేసానో చర్చకు సిద్ధమని అన్నారు. మీ ఆశీర్వాదంతో కాంగ్రెస్ అభ్యర్థి రాజేందర్ రావు గెలిస్తే మీ నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తామని చెప్పారు.

**కోహెడ మండలంలో భారీగా చేరికలు**

మంత్రి పొన్నం ప్రభాకర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన కోహెడ మండలంలోని పెద్ద సముద్రాల మాజీ సర్పంచ్ పిల్లి మాధవి రాజయ్య, మాజీ సర్పంచ్ కర్ర మనోహర్, శనిగరం ఎంపిటిసి కొంపల్లి స్వప్న శశిధర్, శనిగరం మాజీ సర్పంచ్ గాధ శ్రీధర్, గుండారెడ్డిపల్లి మాజీ సర్పంచ్ సంజీవ రెడ్డి, మాజీ ఎంపీటీసీ ముక్కెర మల్లయ్య, తెనుగుంటపల్లి మాజీ సర్పంచ్ నరసింహ రెడ్డితోపాటు శనిగరం, గుండారెడ్డిపల్లి, గొట్టలమట్ట, తంగలపల్లి, కోహెడ గ్రామాలకు సంబంధించిన వివిధ పార్టీలకు సంబంధించిన దాదాపు 300 మంది నేతలకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పాత కాంగ్రెస్ నాయకులు తిరిగి తమ ఇంటికి రావాలనే ఆకాంక్ష మంచి పరిణామమని అన్నారు. కోహెడ మండలంలో 2600 నుంచి 5200 మెజారిటీకి తీసుకుపోవాలని పిలుపునిచ్చారు.




# కాంగ్రెస్ క్యాండిడేట్‌ను ఒక్కరన్న గుర్తుపడుతరా..?

**రెండు పార్టీలు ఫిక్స్ అయి డమ్మీని పెట్టారు**

**మన పార్టీకి 10 నుంచి 12 సీట్లు రావాలె**

**హైదరాబాద్‌ను కేంద్ర పాలిత ప్రాంతం చేస్తారని సమాచారం**

**ఎన్నికల తర్వాత చోటా భాయ్ బీజేపీలో చేరడం ఖాయం**

**బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**

**తెలంగాణ క్యాపిటల్, కరీంనగర్:** 'గీతా భవన్ చౌరస్తాలో నిలబడితే కాంగ్రెస్ పార్టీ క్యాండిడేట్‌ను ఒక్కడన్న గుర్తుపడుతాడా? ఆయనట గెలిస్తే రాహుల్ గాంధీ ముఖ్యమంత్రి అయితడంట. అట్ల ఉంది ఆయన తెలివి. జీవన్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డిని కాదని ఎవరో ముక్కు మొఖం తెలియని వ్యక్తిని నిలబెట్టిన్రు. ఇది మ్యాచ్ ఫిక్సింగ్ కదా? బండి సంజయ్‌ని గెలిపించేందుకు రేవంత్, బండి సంజయ్ ఒక్కటైన్రు' అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ అన్నారు. ఆదివారం కరీంనగర్ లోక్‌సభ పరిధిలోని కరీంనగర్, మానకొండూర్, చొప్పదండిలో నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో ప్రసంగించారు. వినోద్ అన్న గెలవటం ఖాయమేనా? బండి సంజయ్ షెడ్‌కు పోవటం ఖాయమే కదా? అని నినదించారు. కార్యకర్తలను పోలీసులు బెదిరిస్తున్నారని, నిన్నటి దాక గౌరవమిచ్చిన పోలీసులు ఇప్పుడు తోక జాడిస్తున్నారని పేర్కొన్నారు. 10-12 సీట్లు మనకు రావాలని, మళ్లీ కేసీఆర్ రాష్ట్ర రాజకీయాలను శాసిస్తారని అన్నారు. మనం గెలిస్తే నిన్నటి దాకా తోక జాడించినోళ్లు మళ్లీ సెట్ అయితరని అన్నారు. కరీంనగర్‌ను అభివృద్ధి చేసేందుకు గంగుల కమలాకర్ చాలా కష్టపడ్డారని, 3 వేల మెజార్టీ రావటం తనకు బాధ అనిపించిందని అన్నారు. తల్లి లాంటి పార్టీని కొంతమంది లీడర్లు ఇష్టమొచ్చినట్లు మాట్లాడుతున్నారని పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి ఒక్క సీటు రాదంటున్నాడని, రెండు సీట్లు గెలిస్తే రాజీనామా చేస్తానని కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి అంటున్నాడని అన్నారు. వినోదన్న గెలిస్తే రాజకీయ సన్యాసం తీసుకుంటా అని బండి అంటుండని, వినోదన్నను గెలిపించి బండి రాజకీయ సన్యాసం తీసుకునేలా చేయాలి అని పిలుపునిచ్చారు. సిరిసిల్ల, హుజురాబాద్ మంచిగనే ఉన్నాయని, కరీంనగర్, మానకొండూరు, చొప్పదండిలో బలంగా ఉండాలె అని కోరారు. బడా భాయ్ చాలా హామీలు ఇచ్చి మోసం చేసిండని, ఇటు చోటా భాయ్ కూడా నోటికి ఎంత వస్తే అంత చెప్పి మోసం చేసిండని విమర్శించారు. బీజేపీ, బీఆర్ఎస్ ఒక్కటని కొందరు అంటరని, అసలు బీజేపీ తీస్‌మార్ ఖాన్లను ఓడగొట్టిందెవరు? అని ప్రశ్నించారు. నిజంగా బీజేపీతో మనకు ఏదైనా అండర్ స్టాండింగ్ ఉంటే మన ఆడబిడ్డ జైల్లో ఉంటదా అని అన్నారు. 2014, 2019లో బీజేపీ హవాను అడ్డుకున్నది కేసీఆర్ కాదా? అని అడిగారు. కరీంనగర్, నిజామాబాద్, మల్కాజ్‌గిరి, చేవేళ్ల లాంటి ప్రాంతాల్లో బీజేపీ కోసం కాంగ్రెస్ డమ్మీ అభ్యర్థులను పెట్టిందని, కాంగ్రెస్ కోసం బీజేపీ డమ్మీ అభ్యర్థులను పెట్టిందని పేర్కొన్నారు. చోట భాయ్ కచ్చితంగా లోక్‌సభ ఎన్నికల తర్వాత బీజేపీలో చేరుతడని ఆరోపించారు. రాహుల్ గాంధీ అదానీ ఫ్రాడ్ అంటే రేవంత్ రెడ్డి మాత్రం అదానీ ఫ్రెండ్ అంటాడని ఆరోపించారు. రాహుల్ గాంధీ గుజరాత్ మోడల్ ఫేక్ అంటే రేవంత్ రెడ్డి మాత్రం గుజరాత్ మోడల్ అచ్చా హై అంటాడని ఎద్దేవా చేశారు. రాహుల్ గాంధీ లిక్కర్ స్కాం లేదని, కేజ్రీవాల్ అరెస్ట్ అన్యాయమని అంటే రేవంత్ రెడ్డి మాత్రం కవితమ్మ అరెస్ట్ కరెక్టే అంటాడని అన్నారు. కరీంనగర్‌లో బలమైన అభ్యర్థులను కాదని డమ్మీ పెట్టాల్సిన అవసరమేంది? అని నిలదీశారు. మీరు 10-12 సీట్లు ఇస్తే.. ఎవరైతే పోలీసులు నక్రాలు చేస్తున్నారో వాళ్ల తలొగ్గాల్సి వస్తదని చెప్పారు. హైదరాబాద్‌ను కేంద్ర పాలితం చేస్తారని తనకు కచ్చితంగా సమాచారం ఉందని ఆరోపించారు. దీన్ని అడ్డుకునే ధైర్యం బీజేపీ, కాంగ్రెస్ సన్నాసులకు ఉండదని అన్నారు. రాజ్యాంగాన్ని రద్దు చేస్తామని బీజేపీ కుట్ర ఉందని, దాని అడ్డుకునేది గులాబీ జెండా మాత్రమే అని చెప్పారు. బండి సంజయ్ కి సబ్జెక్ట్ లేదని, భాష రాదని, తెలిసిందల్లా జై శ్రీరామ్ అని అనడమేనని ఎద్దేవా చేశారు. మనం కూడా జై తెలంగాణ, జై శ్రీరాం, జై భారత్ అందామని పిలుపునిచ్చారు. ప్రశ్నలు అడగకుండా గాలి తిరుగుడు తిరిగే బండి సంజయ్‌కి గుణపాఠం చెప్పాలన్నారు. ఇంటింటికి తిరిగి ప్రజలకు అర్థమయ్యే విధంగా వివరించాలన్నారు.

తెలంగాణ క్యాపిటల్ పేపర్‌లో వార్తల కోసం ఈ నంబర్‌లో సంప్రదించగలరు : 92949 92992